సాక్షి

# 'స్వచ్ఛతా హీ సేవ' జీవితంలో భాగం కావాలి

## భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే

**అశ్వాపురం:** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్చుకోవాలని మణుగూరు భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే అన్నారు. మండల కేంద్రంలోని భారజల కర్మాగారం అధికారులు, ఉద్యోగుల నివాస సముదాయమైన గౌతమీనగర్ కాలనీలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ, కచర ముక్తి భారత్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో దుకాణాల సముదాయం చుట్టుపక్కల శ్రమదానం చేసి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర సామగ్రిని డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా థాలే మాట్లాడుతూ పరిశుభ్రమైన, స్వచ్ఛమైన భారతదేశమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు పీజేవీ.సుధాకర్, జగ్గారావు, సీఏఓ వేణు, ఏడీఎంఓ చిత్రా జాదవ్, రాఖీప్రకాష్‌కుమార్, సైంటిఫిక్ ఆఫీసర్ చైతన్య, లక్ష్మణ్‌కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ రమణబాబు, స్నేహ వర్మ, లతకునార్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో జీఎం థాలే తదితరులు

02/10/2023 | Bhadradri(Bhadradri District) | Page : 10
Source : https://epaper.sakshi.com/


G20
Swachhata
Hi Seva
15 September - 2 October 2023
Garbage Free India
CISF UNIT HWP MANUGURU






3M